# స్ట్రింగ్ మెటావర్స్ బోనస్ షేర్ల ప్రకటన

**హైదరాబాద్, వెలుగు:** ప్రత్యేక బోనస్ షేర్ల జారీకి హైదరాబాద్ టెక్ కంపెనీ స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ వాటాదారుల ఆమోదం పొందింది. నిబంధనల ప్రకారం 25 శాతం వాటాను సాధించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ షేర్‌హోల్డర్లకు ప్రతి 9 షేర్లకు 2 బోనస్ ఈక్విటీ షేర్లను సంస్థ అందించనుంది. బోనస్ షేర్ల అర్హతను నిర్ణయించడానికి ఈనెల 19వ తేదీని రికార్డు డేట్‌గా నిర్ణయించారు. ఈ-వోటింగ్ ప్రక్రియ ద్వారా మెజారిటీ వాటాదారులు ఈ తీర్మానానికి మద్దతు పలికారు. ఏఐ మౌలిక సదుపాయాలు, వెబ్3 ఎకోసిస్టమ్స్, గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ ఆస్తుల విస్తరణపై దృష్టి పెడుతున్నట్లు సంస్థ పేర్కొంది.

V6 Telugu 07-06-2026 Pg-09

# పబ్లిక్ షేర్హోల్డర్లకే ప్రత్యేక బోనస్ షేర్లు

STRING METAVERSE LTD.
A Web3.0 Enterprise

స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ తన పబ్లిక్ షేర్హోల్డర్లకు మాత్రమే ప్రత్యేక బోనస్ షేర్లను జారీ చేయాలని వాటాదారుల ఆమోదం పొందింది. ఈ నిర్ణయం ప్రకారం అర్హత కలిగిన పబ్లిక్ వాటాదారులు ప్రతి 9 ఈక్విటీ షేర్లకు 2 బోనస్ షేర్లు పొందనున్నారు. ఇందుకోసం జూన్ 19, 2026ను రికార్డ్ డేట్గా కంపెనీ నిర్ణయించింది. 25 శాతం కనీస ప్రజా వాటాదారుల నిబంధనను చేరుకోవడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కంపెనీ తెలిపింది. ఈ బోనస్ ఇష్యూలో ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ తమ హక్కును స్వచ్ఛందంగా వదులుకోవడంతో ప్రయోజనం పూర్తిగా పబ్లిక్ వాటాదారులకే దక్కనుంది. డిజిటల్ ఆస్తులు, వెబ్3, గేమింగ్, తదుపరి తరం సాంకేతిక రంగాల్లో విస్తరణతో పాటు పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక విలువ సృష్టించడంపై కంపెనీ దృష్టి సారిస్తున్నట్లు సీఈవో డాక్టర్ రాఘవేంద్ర హునస్గి తెలిపారు.

Surya 07-06-2026 Pg-05

## స్ట్రింగ్ మెటావర్స్ బోనస్ షేర్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: టెక్నాలజీ, డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీ స్ట్రింగ్ మెటావర్స్ .. పబ్లిక్ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్ల జారీని ప్రకటించింది. దీని ప్రకారం ప్రతి తొమ్మిది షేర్లకు గాను 2 షేర్లు లభిస్తాయి. ఇందుకు సంబంధించి నిర్వహించిన ఈ–వోటింగ్ ప్రక్రియలో మెజారిటీ షేర్ హోల్డర్లు సానుకూలంగా ఓటింగ్ చేసినట్లు కంపెనీ తెలిపింది. దీనికి జూన్ 19 రికార్డు తేదీగా ఉంటుందని స్ట్రింగ్ మెటావర్స్ సీఈవో రాఘవేంద్ర హునస్గి తెలిపారు. సంస్థలో కనీసం 25 శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉండాలన్న నిబంధన అమలు దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ స్వచ్ఛందంగా బోనస్ ఇష్యూలో పాల్గొనడం లేదని కంపెనీ వివరించింది.

Sakshi 07-06-2026 Pg-17

## స్ట్రింగ్ మెటావర్స్ బోనస్ షేర్లు

ఈనాడు, హైదరాబాద్: స్ట్రింగ్ మెటావర్స్ కేవలం పబ్లిక్ వాటాదారులకే బోనస్ షేర్లు జారీ చేయాలని నిర్ణయించింది. వాటాదారుల వద్ద ఉన్న ప్రతి 9 షేర్లకు 2 బోనస్ షేర్లు ఉచితంగా అందించనుంది. ఇందుకు రికార్డు తేదీ జూన్ 19 అని సంస్థ తెలిపింది. నిబంధనల ప్రకారం 25% కనీస పబ్లిక్ వాటా సాధించేందుకు కంపెనీ ఈ చర్యలు చేపట్టింది. ప్రమోటర్లకు బోనస్ షేర్లు ఉండవు. మదుపరులకు దీర్ఘకాలిక విలువ చేకూర్చడమే తమ లక్ష్యమని సంస్థ సీఈఓ రాఘవేంద్ర హునస్గి వెల్లడించారు.

Eenadu 07-06-2026 Pg-14

# ఎక్స్‌క్లూజివ్ బోనస్ జారీకి స్ట్రింగ్ మెటావర్స్ వాటాదారుల ఆమోదం

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రప్రభ): పబ్లిక్ వాటాదారులకు ప్రత్యేకంగా ప్రతి 9 ఈక్విటీ షేర్లకు 2 బోనస్ ఈక్విటీ షేర్లను జారీ చేసే ప్రత్యేక తీర్మానానికి తమ వాటాదారులు ఆమోదం తెలిపినట్లు స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ (బీఎస్ఈ : మెటా) ప్రకటించింది. నిబంధనల ప్రకారం 25శాతం కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అర్హతను సాధించేందుకు కంపెనీ చేస్తున్న ప్రయత్నాలలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. ఈసందర్భంగా స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) డాక్టర్ రాఘవేంద్ర హునస్గి మాట్లాడుతూ... తమ వాటాదారుల నుంచి లభించిన అద్భుతమైన మద్దతుకు తాము కృతజ్ఞులమన్నారు. ఈ ప్రత్యేక తీర్మానానికి ఆమోదం లభించడం అనేది పబ్లిక్ భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి, నిర్దేశిత కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనలను సాధించడానికి తాము చేస్తున్న కృషిలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. పబ్లిక్ ఇన్వెస్టర్ల కోసం దీర్ఘకాలిక విలువను సృష్టించడంతో పాటు కంపెనీ క్యాపిటల్ మార్కెట్ ప్రొఫైల్‌ను బలోపేతం చేయాలనే తమ నిబద్ధతను ఈ వినూత్న నిర్ణయం ప్రతిబింబిస్తుంది.

Andhra Prabha 06-06-2026 Pg-22

# స్ట్రింగ్ మెటావర్స్ బోనస్ షేర్లు

**న్యూఢిల్లీ :** స్ట్రింగ్ మెటావర్స్ కంపెనీ పబ్లిక్ పెట్టుబడిదారులకు ప్రత్యేక బోనస్ షేర్లు ఇచ్చేందుకు వాటాదారుల ఆమోదం లభించింది. కంపెనీలో పబ్లిక్ వాటా కనీసం 25 శాతానికి పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, పబ్లిక్ వాటాదారులు కలిగి ఉన్న ప్రతి 9 షేర్లకు 2 బోనస్ షేర్లు లభిస్తాయి. దీనికోసం ఈ నెల 19వ తేదీని రికార్డు తేదీగా ఖరారు చేశారు. పబ్లిక్ భాగస్వామ్యాన్ని పెంచడానికి, ఎఐ మౌలిక వసతుల విస్తరణకు ఈ నిర్ణయం దోహదపడుతుందని కంపెనీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి డాక్టర్ రాఘవేంద్ర హునస్గి తెలిపారు.

Mana Telangana 06-06-2026 Pg-14

# స్ట్రింగ్ మెటావర్స్ బోనస్ షేర్ల జారీ

**హైదరాబాద్ :** స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ పబ్లిక్ వాటాదారులకు ప్రతి 9 షేర్లకు 2 బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. భారత మార్కెట్ చరిత్రలోనే అరుదుగా ప్రమోటర్లు తమ బోనస్ హక్కును వదులుకుని కేవలం పబ్లిక్ ఇన్వెస్టర్లకు మాత్రమే ఈ లబ్ధి చేకూరుస్తున్నారు. బోనస్ షేర్ల జారీకి జూన్ 19న రికార్డ్ తేదీగా తీసుకోనున్నామని ఆ కంపెనీ సీఈఓ రాఘవేంద్ర హునస్గి తెలిపారు. ఈ వినూత్న నిర్ణయం పబ్లిక్ ఇన్వెస్టర్లకు దీర్ఘకాలిక విలువను సృష్టించడంతో పాటు గ్లోబల్ వెబ్3, ఏఐ విభాగాల్లో తమ వృద్ధి వ్యూహాన్ని బలోపేతం చేస్తుందన్నారు.

Nava Telangana  06-06-2026  Pg-05


# స్ట్రింగ్ మెటావర్స్ బోనస్ షేర్ల జారీ


**ప్రజాశక్తి - హైదరాబాద్**


స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ పబ్లిక్ వాటాదారులకు ప్రతి 9 షేర్లకు 2 బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. భారత మార్కెట్ చరిత్రలోనే అరుదుగా ప్రమోటర్లు తమ బోనస్ హక్కును వదులుకుని కేవలం పబ్లిక్ ఇన్వెస్టర్లకు మాత్రమే ఈ లబ్ధి చేకూరుస్తున్నారు. బోనస్ షేర్ల జారీకి జూన్ 19న రికార్డ్ తేదీగా తీసుకోనున్నామని ఆ కంపెనీ సీఈఓ రాఘవేంద్ర హునస్గి తెలిపారు. ఈ వినూత్న నిర్ణయం పబ్లిక్ ఇన్వెస్టర్లకు దీర్ఘకాలిక విలువను సృష్టించడంతో పాటు గ్లోబల్ వెబ్3, ఏఐ విభాగాల్లో తమ వృద్ధి వ్యూహాన్ని బలోపేతం చేస్తుందన్నారు.


Praja Sakti  06-06-2026  Pg-02

# పబ్లిక్ ఇన్వెస్టర్లకు ఎక్స్‌క్లూజివ్ బోనస్: స్టింగ్ మెటావర్స్ వాటాదారుల ఆమోదం

**హైదరాబాద్:** పబ్లిక్ వాటాదారులకు ప్రత్యేకంగా ప్రతి 9 ఈక్విటీ షేర్లకు 2 బోనస్ ఈక్విటీ షేర్లను జారీ చేసే ప్రత్యేక తీర్మానానికి తమ వాటాదారులు ఆమోదం తెలిపినట్లు స్టింగ్ మెటావర్స్ లిమిటెడ్ తాజాగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం 25% కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అర్హతను సాధించేందుకు కంపెనీ చేస్తున్న ప్రయత్నాలలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ-ఓటింగ్ ప్రక్రియ జూన్ 04, 2026న ముగియగా, అత్యధిక శాతం వాటాదారులు ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ఓటు వేశారు. వర్తించే నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా ఓటింగ్ ఫలితాలతో పాటు స్క్రూటినైజర్ నివేదికను కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించింది. బోనస్ షేర్లను పొందేందుకు అర్హులైన పబ్లిక్ వాటాదారులను నిర్ణయించడానికి 'రికార్డ్ తేదీ'గా జూన్ 19, 2026ను కంపెనీ ఖరారు చేసింది. ప్రమోటర్లు మరియు ప్రమోటర్ గ్రూప్ స్వచ్ఛందంగా తమ బోనస్ షేర్ల హక్కును వదులుకుని, కేవలం పబ్లిక్ వాటాదారులకు మాత్రమే ఎక్స్‌క్లూజివ్‌గా బోనస్ షేర్లను జారీ చేస్తున్న ఇటువంటి సంఘటనలు భారతీయ మూలధన మార్కెట్ చరిత్రలో చాలా అరుదుగా కనిపిస్తాయి. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను పెంచడం, నియంత్రణ నిబంధనలను పాటించడం మరియు కంపెనీ వృద్ధి ప్రయాణంలో పాలుపంచుకున్న పబ్లిక్ ఇన్వెస్టర్లకు తగిన ప్రతిఫలాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

Visalaandhra 06-06-2026 Pg-06